20న ఐటిఐలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-సీతంపేట

ఈ నెల 20న సీతంపేట ప్రభుత్వ ఐటిఐలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం.గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. షిరిడి సాయి ఎలక్ట్రికల్ లిమిటెడ్ కంపెనీ హాజరుకానున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు శుక్రవారం ఉదయం 9 గంటలకు తమ బయోడేటా, ఎస్‌ఎస్‌సి మార్కుల జాబితా, జిరాక్సులు, ఒక పాస్‌ఫొటో, ఇతర ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు. వివరాలకు 94938 17472, 94911 34464 నంబర్లను సంప్రదించాలని కోరారు.

వ్యవసాయానికి, ఉద్యాన పంటలకు సేవలు మరింత చేరువ చేయాలని గత వైసిపి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసింది. గ్రామ స్థాయిలో ఉన్న సచివాలయాలకు వీటిని అనుసంధానం చేసింది. అయితే రైతు భరోసా కేంద్రాల్లో గ్రామ ఉద్యాన సహాయకులు (విహెచ్ఎ), గ్రామ వ్యవసాయ సహాయకులు (విఎఎ)ను నియమించింది. వీరు రైతులకు అందుబాటులో ఉంటూ, వారికి సూచనలు, సలహాలు ఇస్తూ, వ్యవసాయ ఉత్పాదకాలు పెంపొందిస్తూ, ప్రభుత్వ పథకాలు రైతులకు చేరువ చేస్తూ చేదోడు వాదోడుగా ఉండాలి. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చాక రైతు సేవా కేంద్రాలుగా నామకరణం చేసింది. అంతవరకు బాగానే ఉంది. ఇటీవల బదిలీ కౌన్సిలింగ్‌లో అధికారులు సర్దుబాటు పేరుతో ఏజెన్సీలో కొన్ని పోస్టులు తొలగిస్తూ మన్యానికి పంగనామం పెట్టారు.

నాడు 24.. నేడు 1

- సర్దుబాటు పేరుతో 23 విహెచ్ఎ పోస్టులు తొలగింపు
- మైదానానికి ఒకలా, మన్యానికి మరొకలా కేటాయింపులు
- ఏజెన్సీపై శ్రీకాకుళం జిల్లా అధికారుల వివక్షత



Mandal	Total Extent (Ac)	No. of Secretariats	No. of clusters	Working Strength VAA	Working Strength VHA	No.of Staff Allotted VAA	VHA	VSA	AEO	HEO	SEO	Agri MPEO	Horti MPEO
4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17
AMADALAVALASA(R)	12110.90	23	11	14	1	13	1	-	1		-	1	
BURJA(R)	13691.52	16	8	13	1	12	1	-	1		-	1	1
ETCHERLA(R)	9982.66	28	10	9	6	10	4	-	2		-	1	
G.SIGADAM(R)	16710.16	21	11	15	1	18	2	-	2		-		1
GARA(R)	18016.55	26	13	16	5	20	3	-	2		-		
HIRAMANDALAM(R)	9560.04	13	7	11	1	8	2	-	1	1	-		
ICHCHAPURAM(R)	7018.39	18	10	12		8	1	-	1	1	-	1	
JALUMURU(R)	20374.11	24	12	17	1	20	1	-	2		-	1	
KANCHILI(R)	13044.84	22	14	16		11	2	-	0		-		
KAVITI(R)	14732.77	22	15	8		6	9	-	1	1	-		
KOTABOMMALI(R)	17032.62	27	20	24		19	1	-			-		
KOTHURU(R)	17773.08	27	14	26	1	17	3	-	2		-		
L.N.PETA(R)	10450.51	12	6	9	1	11	1	-	2		-		
LAVERU(R)	16993.20	23	12	17	1	18	2	-			-		
MANDASA(R)	26399.34	29	15	12	9	18	7	-	2		-		
MELIAPUTTI(R)	21275.52	21	11	19	2	17	4	-	1		-	1	
NANDIGAM(R)	20705.39	22	22	14	2	21	1	-			-		
NARASANNAPETA(R)	18474.86	24	12	17	2	19	1	-			1	-	
PALASA(R)	10772.61	21	8	6	4	10	2	-	1		1	-	1
PATHAPATNAM(R)	16983.04	18	9	14		16	2	-	2		-		1
POLAKI(R)	19471.33	23	12	19	1	20	1	-	2		-		
PONDURU(R)	12748.82	27	18	23		15	1	-			-		
RANASTHALAM(R)	18622.74	25	22	9	13	14	8	-	1	1	-		1
SANTHABOMMALI(R)	18954.98	20	19	15	2	18	1	-	1		-		1
SARAVAKOTA(R)	18079.13	20	19	16	2	18	1	-			-		
SARUBUJJILI(R)	11627.92	14	7	13		12	1	-			1	-	1
SOMPETA(R)	12471.49	24	13	17	2	11	2	-			1	-	
SRIKAKULAM(R)	12320.16	29	10	17	1	17	1	-		1	1	-	1
TEKKALI(R)	16104.30	20	17	16	2	16	1	-	1	1	1	-	
VAJRAPUKOTHURU(R)	17073.86	27	14	7	14	8	9	-	1		-		
R.AMADALAVALASA(R)	16678.33	22	18	15	1	17	1						
RAJAM(R)	12941.80	28	11	10	2	13	1		2				2
SANTHAKAVITI(R)	19642.73	24	12	19	1	20	1						
VANGARA(R)	9954.96	19	10	17	0	11	1						
VEERAGHATTAM(R)	20687.53	24	12	21	1	19	2						
BHAMINI(R)	15998.15	16	8	13	1	14	1						
PALAKONDA(R)	15620.74	24	11	16	2	16	1						
SEETHAMPETA(R)	24231.17	31	14	5	0	6	1		3			2	
Erstwhile Srikakulam D 605337.237		860	494	565	92	567	96	12	47	24	15	32	20

సీతంపేట మండలానికి కేటాయించిన విహెచ్ఎం పోస్టు(వృత్తంలో)

ప్రజాశక్తి-సీతంపేట

సీతంపేట మండలంలో 31 సచివాలయాలు ఉన్నాయి వాటికి అనుబంధంగా 29 రైతు సేవా కేంద్రాలు ఏర్పాటుచేశారు. 29 రైతు సేవా కేంద్రాలకు విహెచ్ఎ లేదా విఎఎలు కలిపి 29 వరకు ఉండాలి. మండలంలో ఆ పరిస్థితి లేదు. సీతంపేట ఏజెన్సీలో ఇ-పంట ప్రకారం 24,231 ఎకరాల్లో ఉద్యాన, వ్యవసాయ పంటలు సాగు చేస్తున్నట్లు నమోదైంది. సుమారు పదివేల మంది రైతులు ఉన్నారు. ఇందుకోసం సీతంపేట ఏజెన్సీలో గతంలో 29 పోస్టులకు 24 గ్రామ ఉద్యాన సహాయకులు, 5 గ్రామ వ్యవసాయ సహాయకుల పోస్టులు మంజూరు చేశారు. ప్రస్తుతం విహెచ్ఎ పోస్టులకు భారీగా కోత పెట్టారు. మండలంలో సర్దుబాటు పేరుతో అధికారులు 24 హార్టికల్చర్ అసిస్టెంట్లు పోస్టులకు ఒక పోస్టు మాత్రమే చూపించారు. దీంతో ఇక్కడి వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు కంగుతిన్నారు. మరి ఇంత ఘోరమని ముక్కున వేలు పెట్టుకుంటున్నారు. ఏజెన్సీలో విహెచ్ఎలు, విఎఎలు.. ఎవరున్నా పని మాత్రం మిశ్రమంగా కలిసి చేయాలి. విహెచ్ఎ పోస్టులకు కోత పెట్టడంతో ఆ భారం విఎఎలపై పని భారం పడింది.

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని మైదాన ప్రాంతంలో ఇచ్చాపురం, ఎచ్చెర్ల వంటి మండలాల్లో 500 ఎకరాలు పైబడిన వారికి ఒక విహెచ్ఎ పోస్టు ఇస్తే, సీతంపేట ఏజెన్సీకి రెండు వేల ఎకరాలకు ఒక విహెచ్ఎను నియమించారు. ఆ లెక్క ప్రకారం నియమించినా.. 12 మంది విహెచ్ఎలు లేదా విఎఎలు ఉండాలి. కానీ విఎఎ పోస్టులు ఐదు కేటాయించినా, విహెచ్ఎ పోస్టు మాత్రం ఒక్కటే చూపించారు.

ఇదెక్కడి న్యాయం?

సీతంపేట మండలంలో మైదాన ప్రాంతం కంటే ఏజెన్సీ కొండ ప్రాంత విస్తీర్ణం అధికంగా ఉంటుంది. ఎక్కువగా రెవెన్యూ గ్రామాల సిబ్బంది కొండపై గిరిజన తండాలకు వెళ్లి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అవగాహన కల్పించాల్సి ఉంది. ప్రభుత్వం మంజూరు చేసిన యంత్రాలు, ఎరువులు, విత్తనాలు గిరిశిఖరాలకు వెళ్లి గిరిజన రైతులకు అందించి, అవగాహన కల్పించాలి. విత్తు మొలకెత్తిన నుంచి కొనుగోలు చేసినంత వరకు వీరు పని ఉంటుంది. ఇలాంటి చోట గిరిజన రైతులకు చేదోడు వాదోడుగాఉంటూ మార్గనిర్దేశం చేసే గ్రామ ఉద్యాన సహాయకుల పోస్టులకు కోత పెట్టడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఏదేమైనా మన్యంలో విహెచ్ఎ పోస్టులు పెంచాల్సి ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

18 వేల ఎకరాలకు ఒక్కరే

సీతంపేట మండలంలో 18 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. అధికారులు పక్షపాత ధోరణితో సర్దుబాటు పేరుతో ఒక విహెచ్ఎ పోస్ట్ చూపించడం గమనార్హం. మైదాన ప్రాంతంలో 580 ఎకరాలకు ఒక విహెచ్ఎ పోస్టు కేటాయించి, మన్యంలో 2019 ఎకరాలకు ఒకరిని ఇస్తున్నట్లు చెప్పారు. ఈ లెక్కన చూసినా తొమ్మిది మందిని కేటాయించాలి. చివరికి 24 మంది విహెచ్ఎలకు 23 పోస్టులు సర్దుబాటు పేరుతో తొలగించారు. దీంతో 18 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలను రైతులతో విహెచ్ఎ ఒక్కరే సాగు చేయించాల్సి ఉంది.

లేఖ రాశాం

గ్రామ ఉద్యాన సహాయకుల పోస్టులైతే 24 ఉన్నాయి. ఒకరినే కేటాయించారు. మాకైతే అన్యాయం జరిగింది. ఒకరు పనిచేయడం కష్టం అవుతుంది. దీనిపై ఇప్పటికే కమిషనర్‌కు లేఖ కూడా రాశాం.

– కోరాడ రత్నకుమారి, ఎడి, వ్యవసాయ శాఖ



రైతులకు రాయితీ చెక్కు అందజేస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

వ్యవసాయ పరికరాలు

తోటి రైతులకు ఉపయోగపడాలి

అధిక ఆదాయం వచ్చే పంటలపై దృష్టి సారించాలి : కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

ప్రజాశక్తి-పార్వతీపురం

జిల్లాలోని 2024-25 సంవత్సరంలో ప్రభుత్వ రాయితీతో పొందిన వ్యవసాయ యంత్ర పరికరాలు రైతుల అవసరాలు పోనూ ఇతర రైతులకు ఉపయోగపడేలా ఉండాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల సరఫరా రాయితీ నిధుల పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో రూ.5.14 కోట్ల విలువైన పరికరాలను 50 శాతం రాయితీతో రూ.2.27 కోట్లకు మంజూరు చేసినట్లు తెలిపారు. వీటి ద్వారా తోటి రైతులు లబ్ధిపొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎరువుల వినియోగం తగ్గించి, ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని రైతులకు సూచించారు. రబీలో వరికి బదులుగా అధిక ఆదాయం తెచ్చిపెట్టే లాభసాటి పంటలైన మొక్కజొన్న, కందులు, చిరుధాన్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మంచి వ్యవసాయ విధానాలు, శ్రీవరి సాగు, చిరుధాన్యాలు, కంది, ప్రకృతి వ్యవసాయంపై ఉత్తమ రైతులతో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం 920 మంది చిన్న, సన్నకారు, గిరిజన రైతులకు కింద రూ.2.27 కోట్ల రాయితీ నిధుల చెక్కును, కందులు, ఎంటియు 1426 సన్నరకం వరి విత్తనాల మినీ కిట్లను కలెక్టర్ రైతులకు పంపిణీ చేశారు.

జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్ మాట్లాడుతూ కర్షక్ పోర్టల్ ద్వారా లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించి వ్యవసాయ పరికరాలను అందజేసినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వ్యవసాయ పరికరాలను రైతు సేవా కేంద్రాల దగ్గరే రైతులకు అందించినట్లు తెలిపారు. పరికరాలను ఆగ్రో సంస్థ సరఫరా చేసిందని, మరమ్మతులు, సాంకేతిక సమస్యలు తలెత్తితే వాటిని తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆగ్రో సంస్థ జిల్లా మేనేజర్‌ను కోరారు. రాయితీ నిధులను రైతుల ఖాతాల్లో ఆన్ లైన్ ద్వారా జమచేసినట్లు వెల్లడించారు. ఎపి ఆగ్రో సంస్థ జిల్లా మేనేజర్ శంకర్‌బాబు మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను రూ.2.27 కోట్ల రాయితీ ఇచ్చినట్లు తెలిపారు. 2025-26లో కూడా వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, గ్రామ వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

పాఠశాల కోసం విద్యార్థుల నిరసన

ప్రజాశక్తి-బలిజిపేట

పెదపెంకిలోని దళితవాడలో ఉన్న పాఠశాలను కొనసాగించాలని కోరుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు బుధవారం నిరసన చేపట్టారు. తహశీల్దార్, ఎంఇఒ కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహించి, అధికారులకు వినతులు అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ పెదపెంకి దళితవాడలో 50 ఏళ్ల నుంచి ఉన్న పాఠశాలలో సుమారు 50 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ఈ బడిని దళితులపై వివక్షతతో విద్యాశాఖాధికారులు ఊరు చివరన ఉన్న పాఠశాలలో కలిపేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఆమోదం లేకుండా ఎలా పాఠశాలను తరలిస్తారని ప్రశ్నించారు. పాఠశాలకు వెళ్లే క్రమంలో తమ పిల్లలకు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. దళితవాడలో పాఠశాలను కొనసాగించాలని, లేకుంటే తమ పిల్లల టీసీలిస్తే వేరే స్కూల్లో చేర్పించుకుంటామని తెగేసి చెప్పారు. దీనిపై ఎంఇఒ, తహశీల్దార్ స్పందిస్తూ ఈ విషయాన్ని డిఇఒ, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. వీరి ఆందోళనకు సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి వై.మన్మథరావు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సత్యవతి, కిరణ్, సత్య, నారాయణ, స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

కొటియా సమస్యపై

20, 21న పాదయాత్ర

ప్రజాశక్తి-సాలూరురూరల్

వివాదాస్పద కొటియా గ్రామాల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 20, 21వ తేదీల్లో పాదయాత్ర చేపడుతున్నట్లు ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు గెమ్మెల జానకిరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం సాలూరు పట్టణంలో పాదయాత్ర వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా కొటియా గ్రామాల సమస్య పరిష్కారం కాకుండా ఉందన్నారు. ఆంధ్రా, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలు చర్చల ద్వారా పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తున్నాయని తెలిపారు. ఇటీవల ఒడిశా ప్రభుత్వం దూకుడు పెంచి గిరిజనులు సాగు చేస్తున్న భూములను కూడా లాక్కోవడం, అంగన్వాడీ కేంద్రాలపై దాడులు చేయడం, గిరిజనులను అక్రమంగా నిర్బంధించి అరెస్టులకు పూనుకోవడం చేస్తోందన్నారు. దీనిని అడ్డుకోవాల్సిన ఆంధ్రా ప్రభుత్వం మౌనంగా ఉందని చెప్పారు. ఇప్పటికైనా కొటియా సరిహద్దు గ్రామాల సమస్యపై ఒడిశా, ఆంధ్రా ప్రభుత్వాలు చర్చల ద్వారా పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. దీనిపై చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు తాడంగి సన్నం, చరణ్, కొమ్ములు, ప్రజా సంఘాల నాయకులు కోరాడ ఈశ్వరరావు, మర్రి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎఎంసి చైర్మన్ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-సాలూరు

సాలూరు ఎఎంసి చైర్మన్‌గా ముఖి సూర్యనారాయణ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు పాలకవర్గ సభ్యులు కూడా స్థానిక వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్‌పి భంజ్‌దేవ్ సమక్షంలో ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ వైసిపి నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల వైసిపి ఆధ్వర్యాన నిర్వహించిన వెన్నుపోటు ర్యాలీకి, బుధవారం టిడిపి నిర్వహించిన ర్యాలీకి చాలా తేడా ఉందన్నారు. వైసిపి ర్యాలీకి వెయ్యి మంది వచ్చారని, టిడిపి ర్యాలీకి 500 మంది వచ్చారని ఆమె పొరపాటున చెప్పి తర్వాత సవరించుకున్నారు. వైసిపికి వెయ్యి మంది అంటే వంద మందే వచ్చారని, టిడిపి ర్యాలీకి ఐదువేల మంది హాజరయ్యారని చెప్పారు. టిడిపి ప్రభుత్వంపై వ్యతిరేకత వల్లే వెన్నుపోటు ర్యాలీకి జనం తండోపతండాలుగా వచ్చారని వైసిపి నాయకులు చెపుతున్నారని అన్నారు.



ఎఎంసి చైర్మన్ సూర్యనారాయణను సన్మానిస్తున్న మంత్రి సంధ్యారాణి

దగాకోరు రాజన్నదొర : గుల్ల

ఎఎంసి పాలకవర్గ ప్రమాణ స్వీకారం సందర్భంగా నిర్వహించిన సభలో టిడిపి మక్కువ మండల అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్ నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి సంధ్యారాణికి సన్నిహిత అనుచరుడైన వేణుగోపాల్ నాయుడు చేసిన వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశమయ్యాయి. మూడేళ్ల ఉపముఖ్యమంత్రిగా పని చేసిన దగాకోరు రాజన్నదొర నాయకత్వంలో ఇటీవల నిర్వహించిన వెన్నుపోటు ర్యాలీ కంటే టిడిపి విజయోత్సవ ర్యాలీకి జనం ఎక్కువగా వచ్చారని ఆయన చెప్పారు.

విజయోత్సవ ర్యాలీ

ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా మంత్రి సంధ్యారాణి పట్టణంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. తన నివాసం నుంచి వేణుగోపాల స్వామి ఆలయం వరకు నియోజకవర్గం నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో ర్యాలీ చేపట్టారు.

తోటల్లో సంచరిస్తున్న ఏనుగులు

వెంపలగూడలో ఏనుగుల సంచారం

ప్రజాశక్తి-సీతంపేట

మండలంలో వెంపలగూడ టేకు తోటల్లో ఏనుగులు సంచరిస్తున్నాయి. దీంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. రాత్రివేళలో మెయిన్ రోడ్డుపై వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు. ఏనుగుల ఘీంకారాలతో చుట్టుపక్కల గ్రామాల్లోని గిరిజనులకు కంటిమీద కునుకు లేకుండా పోతోంది. ఫారెస్ట్ బీట్ అధికారి బాలి నాయుడు, సిబ్బంది గిరిజనుల అప్రమత్తం చేసి సూచనలు సలహాలు ఇస్తున్నారు. ఏనుగులు ఎక్కడ ఉన్నాయో వారికి తెలియజేసి అవగాహన కల్పిస్తున్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి

సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి మన్మథరావు

ప్రజాశక్తి-సీతానగరం

జులై 9న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి వై.మన్మథరావు పిలుపునిచ్చారు. బుధవారం సిఐటియు జిల్లా నాయకులు వి.రామలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాలరాస్తోందని ధ్వజమెత్తారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొస్తోందని విమర్శించారు. దీనిని ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. అనంతరం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.జ్యోతి మాట్లాడుతూ ఎమ్మెల్యేల వేతనాలు మాత్రమే పెంచుకుని, కార్మికుల జీతం పెంచకుండా పనిగంటలు పెంచడం దారుణమన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గవర వెంకటరమణ, వై,శాంతి కుమారి, జె.గౌరు, బి.అప్పారావు, ఆర్.రమణమూర్తి, సునీత, రామలక్ష్మి ఆదిలక్ష్మి, ఉష, గౌరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి మన్మథరావు

పాత ఎండిఎం నిర్వాహకులను కొనసాగించాలి

ప్రజాశక్తి-బలిజిపేట

అరసాడలోని హైస్కూల్లో పాత మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులను కొనసాగించాలని ఎంఇఒ కె.శ్రీనివాసరావు తెలిపారు. అరసాడ గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం పని చేస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులతో బుధవారం ఆయన మాట్లాడారు. విధులకు గురువారం నుంచి హాజరుకావలసిన అవసరం లేదని, పాత నిర్వాహకులు కొనసాగుతారని తెలిపారు. ఈ విషయమై హైకోర్టు ఉత్తర్వులు వచ్చాయని, నిబంధనల ప్రకారం పాతవారే కొనసాగాలని స్పష్టంచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులకు కూడా ఈ విషయాన్ని తెలియజేశారు. అనంతరం ఎస్ఎంసి సభ్యులను గురువారం ఉదయం 9 గంటలకు హాజరయ్యేలా చూడాలని ఆయన కోరారు.

హెచ్ఎంతో మాట్లాడుతున్న ఎంఇఒ శ్రీనివాసరావు

మాట్లాడుతున్న సిఐ అప్పలనాయుడు

డ్రగ్స్‌తో జీవితాలు నాశనం

ప్రజాశక్తి-సాలూరు రూరల్

డ్రగ్స్‌తో యువత జీవితాలు నాశనమవుతాయని పట్టణ సిఐ అప్పలనాయుడు తెలిపారు. బుధవారం స్థానిక ఐటిఐ కళాశాలలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సూర్య అధ్యక్షతన డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సెమినార్ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డ్రగ్స్ ఒక చీడపురుగు లాంటిదని, మన జీవితాన్ని నాశనం చేస్తుందని తెలిపారు. అటువంటి డ్రగ్స్‌ను మనమంతా వ్యతిరేకిద్దామని పిలుపునిచ్చారు. బెట్టింగ్ యాప్స్ వల్ల ఇప్పటివరకు ఎక్కువగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. దీనిని విద్యార్థులు మాత్రమే ఆపగలరని అన్నారు. చాలామంది విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు తెలియక రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. 18 ఏళ్లు నిండి, లైసెన్స్ ఉన్నవారు మాత్రమే వాహనాలు నడపాలని కోరారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాల ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ బడిలో చెప్పేది మాత్రమే చదవటం కాదని, సమాజం గురించి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ కళాశాల సిబ్బంది ప్రసన్న, జగదీష్ , వేణు, మహేష్, చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ సాలూరు పట్టణ అధ్యక్షులు శరత్, సభ్యులు ధనుంజయ్, శంకర్, వేణు, ఉదయ్, ఎలీషా, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

ప్రజలు విన్నవించే ప్రతి సమస్యనూ పరిష్కరించడానికి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర తెలిపారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. నియోజకవర్గ పరిధిలోని పలువురు ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, కాలువలు, బదిలీలు, పలు సమస్యలపై వినతులు అందించారు. ఈ వినతులను పరిశీలించి, తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు.

అర్జీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

కాంగ్రెస్‌లోకి రంజిత్‌కుమార్

ప్రజాశక్తి-పార్వతీపురం

రంజిత్‌కుమార్‌కు కండువా కప్పుతున్న పిసిసి అధ్యక్షురాలు షర్మిల

ఉత్తరాంధ్ర గిరిజన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తిన మోహన్ రావు, ఒబిసి చైర్మన్ వంగల దాలి నాయుడు ఆధ్వర్యాన పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి సమక్షంలో బుధవారం ఆ పార్టీలో చేరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో జరిగిన కాంగ్రెస్ పార్టీ జిల్లా విస్తృత సమావేశంలో ఆయనకు షర్మిల రెడ్డి పార్టీ కండువా వేసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి, గిరిజన సంఘాల నాయకుడిగా ఉన్న అనుభవాన్ని పార్టీ బలోపేతానికి ఉపయోగించాలన్నారు. కష్టపడి పనిచేసిన వారిని పార్టీ గుర్తిస్తుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా సమస్యలపై ఆమెకు వినతి అందించి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సాలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గేదెల రామకృష్ణ, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ల గౌరీశంకర్రావు, ఒబిసి నియోజకవర్గ చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎఒ సౌజన్య

సిసిఆర్ కార్డులుంటేనే ప్రయోజనాలు

ప్రజాశక్తి-వీరఘట్టం

కౌలురైతులకు సిసిఆర్ కార్డులు ఉంటేనే ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రయోజనాలను పొందవచ్చని ఎఒ జె.సౌజన్య తెలిపారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఇప్పటివరకు 111 మంది కౌలురైతులకు గుర్తింపు కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. 498 కార్డులు రెన్యువల్ చేయాల్సి ఉందన్నారు. గుర్తింపు కార్డుల కోసం కౌలు రైతులు పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆధార్ కార్డు జిరాక్స్, భూ యజమాని అంగీకార పత్రం, తదితర వివరాలు వ్యవసాయ సిబ్బందికి, విఆర్‌ఒకు అందజేయాలన్నారు. అనంతరం రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు జామి లక్ష్మీనారాయణ, బల్ల హరిబాబు, తూముల రమేష్, చంద్రశేఖర్, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు అందజేస్తున్న ఎంపిడిఒ ఉమామహేశ్వరి, ఎఒ నాగేశ్వరరావు

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

ప్రజాశక్తి - కురుపాం

గిరిజన ప్రాంతాల్లో సేవలు, మౌలిక సదుపాయాల కల్పనే డిఎ జుగా కార్యక్రమం ధ్యేయమని ఎంపిడిఒ జె.ఉమామహేశ్వరి తెలిపారు. మండలంలో జరడ గ్రామంలో బుధవారం డిఎ జుగా కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ ఎఒ చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖాధికారి సర్వేశ్వరరావు

అగ్నిప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-సీతంపేట

శంభాం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాలకొండ అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. డ్రై కెమికల్ పౌడర్, ఫైర్ ఎక్స్టింగ్ విషర్ ఉపయోగించే పద్ధతి వివరించారు. ఇలాంటివి విద్యార్థి దశలోనే తెలుసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్, సిబ్బంది

విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి-వీరఘట్టం

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి కొత్తవలస ఝాన్సీ ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంపిసిలో 971 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచింది. అమరావతిలో ఉచితంగా బిటెక్ సీటు పొందింది. దీంతో సోమవారం కళాశాలలో ఝాన్సీని ప్రిన్సిపల్ డిజిఎస్‌వి త్రినాథ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి ఏడాది కళాశాల నుండి ఒక విద్యార్థి ఎఐ టెక్నాలజీలో సీటు సంపాదిస్తున్నట్లు తెలిపారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-సీతానగరం

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఈగల్ బృందం సభ్యులు కె.కృష్ణమోహన్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం మాదక ద్రవ్యాల వినియోగం - దుష్ఫలితాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు. విద్యార్థులంతా సమానత్వంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.ప్రసన్నలక్ష్మి, ఎఎస్ఐ లంక శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కొందరికే 'విద్యార్థి మిత్ర'

విద్యార్థులకు అరొకరగా కిట్లు అందజేత
పూర్తిగా రాని యూనిఫాం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈనెల 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. పాఠశాలలు తెరిచిన రోజునే 'విద్యార్థి మిత్ర' కిట్లను పూర్తిస్థాయిలో పంపిణీ చేస్తామని ఒక పక్క ప్రభుత్వం, మరోవైపు అధికారులు చెప్పుకొచ్చారు. కానీ క్షేత్ర స్థాయిలో పూర్తిగా ఇంకా చేరుకోలేదు. వచ్చిన కిట్లలో కూడా పలు వస్తువులు జిల్లాకు రాలేదు.

జిల్లాలో 1717 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 1,17,839 విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లు కోసం ప్రతిపాదనలను జిల్లా అధికారులు విద్యాశాఖకు పంపించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర (ఎస్ఆర్ కెవిఎం) కిట్లలో నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, బెల్ట్, ఒక జత షూస్, రెండు జతల సాక్స్, డిక్షనరీ, మూడు జతల యూనిఫాం, బ్యాగు ఉన్నాయి. యూనిఫారం కుట్టించుకునేందుకు కుట్టి కూలి ఇస్తారు. వేసవి సెలవుల్లోనే ఈ కిట్లను పాఠశాలలు తెరిచే రోజునే విద్యార్థులకు పంపిణీ చేయాల్సి ఉంది. అందుకు తగ్గట్టు అధికారులు అన్ని పాఠశాలలకూ వీటిని అందించాలి. కానీ ఆచరణలో పూర్తిస్థాయిలో సామగ్రి చేరుకోలేదు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ గత ప్రభుత్వానికి దీటుగా విద్యా రంగాన్ని ప్రక్షాళన చేస్తామని చెప్పుకొచ్చారు. కానీ, పాఠశాలలు తెరిచిన వెంటనే ఇవ్వాల్సిన కిట్ల విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఒక్కో కిట్‌కు రూ.2,300 ఖర్చు చేసి ఇస్తున్నామని గొప్పలు చెప్పినా ఆచరణలో పూర్తిస్థాయిలో



మండలాలకు కిట్లు పంపుతున్న సిబ్బంది

వస్తువులను అందివ్వలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అరకొరగానే బ్యాగులు.. పూర్తిగా రాని యూనిఫాం

జిల్లాలో 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ కలిపి 7,88,900 నోట్ పుస్తకాలకు గాను పూర్తిస్థాయిలో వచ్చాయి. బ్యాగులు 1,17,839కు గాను 1,04,394 వచ్చాయి. బెల్టులు 77,201కు గాను అంతే వచ్చాయి. ఇక్కడ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బెల్టులు రాలేదు. షూస్ 1,17,683కు గాను అతి తక్కువగా 40,930 వచ్చాయి. యూనిఫారం 1,17,839 ప్రతిపాదన పంపగా ఒక్కరికి కూడా రాలేదు. ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు 11,416కు గాను పూర్తిగా వచ్చాయి. వచ్చిన వాటిల్లో ఇంకా ఆయా పాఠశాలలకు పూర్తిస్థాయిలో చేరుకోని కారణంగా విద్యార్థులు పంపిణీ జరగలేదు. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయిలో అన్ని వస్తువులు చేరేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, అలాగే కిట్లను నాణ్యతతో అందివ్వాలని పలువురు తల్లిదండ్రులు కోరుతున్నారు.

25 లోపు విద్యార్థులందరికీ కిట్లు

ఈనెల 25 తేదీలోగా విద్యార్థి మిత్ర కిట్లు పూర్తి స్థాయిలో విద్యార్థులకు అందిస్తాం. షూలు ఆలస్యంగా వచ్చినప్పటికీ 9 మండలాల్లో పంపిణీ చేశాం. యూనిఫాం కూడా నాలుగు మండలాలకు పంపిణీ చేశాం. మిగిలిన మండలాలకు నెలాఖరులోగా పంపిణీ చేస్తాం. ఈ రెండూ మినహా మిగిలిన కిట్లలో ఉన్న అన్ని ఐటెంలు పూర్తి స్థాయిలో అన్ని మండలాల్లో పంపిణీ చేస్తున్నాం.

ఎ.రామారావు, సమగ్ర శిక్ష ఎపిసి

సమావేశంలో మాట్లాడుతున్న అధికారి

సాదాసీదాగా మండల సమావేశం

ప్రజాశక్తి-సీతానగరం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి బి.రవణమ్మ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.అవినాష్ మాట్లాడుతూ మండలంలో ఖరీఫ్‌కు వరి విత్తనాలు సమృద్ధిగా ఉన్నాయని, ఎరువులను ఆయా రైతు సేవా కేంద్రాల వద్ద నిలువ చేశామని తెలిపారు. అన్నదాత సుఖీభవకు 8763 మంది రైతులకు ఇకెవైసి పూర్తయిందని, ఇంకా 129 మంది చేయించుకోవాల్సి ఉందని చెప్పారు. ఉప తహశీల్దార్ వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 30 గ్రామాల్లో భూ సర్వే చేపట్టామని తెలిపారు. కొత్తగా 550 కౌలు గుర్తింపు కార్డులు అందించనున్నట్లు చెప్పారు. 833 మంది కొత్తగా రైస్‌కార్డులకు చేర్పులకు దరఖాస్తులు వచ్చాయన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా పెండింగ్ పనులు పూర్తి చేయాలని సర్పంచులు కోరారు. తల్లికి వందనం కొంతమందికి జమ కాలేదని లచ్చయ్యపేట ఎంపిటిసి సమావేశంలో ప్రస్తావించారు. ఎంఇఒ స్పందిస్తూ ఆయా సచివాలయ పరిధిలోనే సమాచారం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి టి.సూర్యనారాయణ, ఎంపిడిఒ ఎంఎస్ఎల్ఎన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాల మంజూరులో నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి-వీరఘట్టం

విద్యార్థులకు ఆదాయ, కుల ధ్రువపత్రాల మంజూరులో నిర్లక్ష్యం చూపవద్దని ఇన్‌ఛార్జి తహశీల్దార్ జి.ప్రసాదరావు విఆర్‌ఒలను ఆదేశించారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఒలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులను కార్యాలయ చుట్టూ తిప్పవద్దని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలు తక్షణమే అందేలా చూడాలన్నారు.

చెట్టును బైక్ ఢీకొనడంతో చెల్లా చెదురుగా పడి ఉన్న యువకుల మృతదేహాలు

బొండపల్లిలో విషాదం

చెట్టును ఢీకొట్టి ముగ్గురు యువకులు మృతి

ప్రజాశక్తి-బొండపల్లి

మండల కేంద్రమైన బొండపల్లిలో విషాదం అలముకుంది. మండలంలోని చామలవలస సమీపంలో బైక్‌పై వెళ్తున్న ముగ్గురు యువకులు రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొనడంతో మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు బొండపల్లికి చెందిన వారు కాగా, ఒకరు దత్తిరాజేరు మండలం వంగర గ్రామానికి చెందిన వారు ఉన్నారు. మృతులంతా కల్లుగీత కార్మికులు. వీరి మృతితో బొండపల్లి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

బొండపల్లికి చెందిన పురం సతీష్ (22), నెల్లి రమణ (22) గీత కార్మిక వృత్తి చేస్తుంటారు. ఖాళీ సమయంలో ఫెక్సీలు ఏర్పాటు చేసే పనులు చేస్తుంటారు. దత్తిరాజేరు మండలం వంగర గ్రామానికి చెందిన గుత్తల దినేష్ (20) రెండు రోజుల క్రితం బొండపల్లిలో జరిగిన పండగ (వారాలు)కు బంధువుల ఇంటికి వచ్చాడు. వీరు ముగ్గురూ కలసి బుధవారం మధ్యాహ్నం బొండపల్లి నుంచి చామలవలస సమీపంలో బావి వద్దకు స్నానం చేసేందుకు వెళ్లారు. చామలవలస సమీపంలోని రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టారు. ఈ ఘటనలో రమణ, దినేష్ అక్కడికక్కడే మృతి చెందగా, సతీష్‌ను వెంటనే 108 వాహనంలో విజయనగరం సర్వజన ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.

దినేష్‌కు తండ్రి లేడు. తల్లి సన్యాసమ్మ, చెల్లి వసంత ఉన్నారు. కుమారుడు మృతితో దిక్కులేనివారమయ్యామని కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు. పురం సతీష్‌కు తండ్రి లేడు. తల్లి రామయమ్మ, అక్క కొండమ్మ ఉన్నారు. అక్క కుమార్తెతో ఇటీవల సతీష్‌కు నిశ్చితార్థం అయ్యింది. మరికొద్దిరోజుల్లో పెళ్లి కావాల్సి ఉంది. ఇంతలోనే మృతి చెందడంతో వారంతా గుండెలవిసేలా రోదిస్తున్నారు. నెల్లి రమణకు తండ్రి కామయ్య, తల్లి అంకమ్మ, అన్నయ్య శ్రీను ఉన్నారు. ఎస్ఐ మహేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అన్న క్యాంటీన్‌కు స్థల పరిశీలన

ప్రజాశక్తి - కురుపాం

కురుపాం కోర్టు సమీపంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు కోసం స్థలాన్ని బుధవారం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు తక్కువ ధరకు నాణ్యమైన భోజనం అన్న క్యాంటీన్ ద్వారా అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల కోసం వచ్చిన గిరిజనులకు, ఇతర అవసరాల కోసం మండల కేంద్రానికి వచ్చిన వారికి అతి తక్కువ ధరకు భోజనం అందుతుందని తెలిపారు. స్థల పరిశీలన పూర్తయిందని, త్వరగా పనులు పూర్తిచేస్తే అన్న క్యాంటీన్‌ని ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కె.వి.కొండయ్య, హౌసింగ్, రెవిన్యూ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎంపిపికి పరామర్శ

మాజీ ఎంపిపి గుంటముక్కల రమణమూర్తి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జగదీశ్వరి కురుపాంలోని శోభలత దేవి కాలనీలో ఆయన ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని తొందరగా కోలుకొని, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆమె వెంట టిడిపి మండల కన్వీనర్ కె.వి కొండయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వరి

ప్రకృతి సాగు అమోఘం

ప్రధాన్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ దినేష్

ప్రజాశక్తి- గరుగుబిల్లి

ప్రకృతి వ్యవసాయం విధానం అమలు అమోఘమని ప్రధాన్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ దినేష్ తెలిపారు. మండలంలోని గిజబ, దత్తివలస గ్రామాల్లో రెండో రోజు బుధవారం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో ఆయన మాట్లాడారు. క్షేత్రాలలో చేపట్టే కార్యక్రమాలు, వారి అనుభవాలు, ఆదాయ-వ్యయాలు, దిగుబడులపై చర్చించి ఆనందం వ్యక్తం చేశారు. రీజనల్ టెక్నికల్ అధికారి జి.హేమసుందర్ మాట్లాడుతూ రుతుపవనాలు ముందుగా రావడంతో రైతులు ముందస్తుగా నవధాన్యాలు సిద్ధం చేసుకుని, అదును ప్రకారం చల్లడంతో ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌లేటర్ బాలకృష్ణ, నార్త్ కోస్ట్ రీజనల్ పిఒ తరుణ్ ఆదిత్య, ఎన్ఎఫ్ఎలు జి.అన్నపూర్ణ, ఎస్.దేవి ప్రసాద్, శ్రీనివాస్, మండల ఇన్‌ఛార్జి వి.పోలినాయుడు పాల్గొన్నారు.

రైతులతో చర్చిస్తున్న కోఆర్డినేటర్ దినేష్

అంగన్‌వాడీలకు 'తల్లికి వందనం' ఇవ్వాలి

ప్రజాశక్తి- పూసపాటిరేగ

అంగన్‌వాడీలకు తల్లికి వందనం పథకం అమలు చేయాలని మండలంలోని అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ వి.మాధురికి వినతి అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి.సూర్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం వంటి పథకాలు అంగన్వాడీ టీచర్లు, వర్కర్లకు వర్తించకపోవడం అన్యాయమని అన్నారు. గ్రామాల్లో నెలకు ఆదాయం రూ.10వేలు, పట్టణాల్లో రూ.12వేలు కంటే తక్కువగా ఉండే వారికి పథకం వర్తించనప్పటికీ, గౌరవ వేతనం పొందుతున్న అంగన్వాడీలను సిఎఫ్ఎంఎస్ నుంచి జీతం వస్తుందని అభ్యంతరం చెబుతూ అనర్హులుగా ప్రకటించడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వ హామీ ప్రకారం ఆదాయ పరిమితిని రూ.25వేలకు పెంచి అంగన్వాడీ ఉద్యోగులను కూడా పథకానికి అర్హులుగా పరిగణించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి - నెల్లిమర్ల

నెల్లిమర్ల సబ్ స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ అంతరాయం కలుగుతుందని విజయనగరం టౌన్ డిఇఇ పి.త్రినాధరావు ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లిమర్ల సబ్ స్టేషన్ 33/11కెవి పరిధి గుర్ల 11కెవి రూరల్ ఫీడర్ మీద వ్యవసాయం కనెక్షన్ పనులు కొనసాగింపు, చెట్టు కొమ్మలు తొలగింపు, సాంకేతిక సమస్యలు పరిష్కారం కోసం జరజాపుపేట, గరికిపేట, కొండగుంపాం, పూతికపేట గ్రామాలుకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుందని చెప్పారు.

గుమ్మలక్ష్మీపురం మండలం బాలేసులో నవోదయం 2.0 పై అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

సారా రహిత గ్రామాలే లక్ష్యం

ప్రజాశక్తి - కురుపాం

సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎక్సైజ్ సిఐ పి.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మీపురం మండలాల్లోని బొమ్మిక జగన్నాథపురం, పిప్పలభద్ర, గెడ్డ తిరువాడ, బాలేసు, కొత్తవలస గ్రామాల్లో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా సమావేశాలు నిర్వహించారు. ఐదు గ్రామాలను నాటు సారా రహిత, నాటు సారా లేని గ్రీన్ గ్రామాలుగా దత్తత అధికారుల సమక్షంలో తీర్మానించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, విఆర్‌ఒలు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

పశు వైద్య కేంద్రంలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-పార్వతీపురం రూరల్

మండలంలోని ఎంఆర్ నగరం పశు వైద్య కేంద్రంలో బుధవారం అగ్ని ప్రమాదం సంభవించింది. పలు పరికరాలు ధ్వంసమయ్యాయి. గ్రామ శివారులో ఉన్న ఆస్పత్రి వద్దకు బుధవారం ఉదయం వైద్యులు, సిబ్బంది చేరుకోగా, లోపల నుండి పొగ రావడం గమనించి తలుపులు తీశారు. షార్ట్ సర్క్యూట్ వల్ల ఆసుపత్రిలో ఉన్న ఐస్‌లైన్ రిఫ్రిజిరేటర్ పూర్తిగా దగ్ధమైంది. మంటలు చెలరేగిన గుర్తులు ఉన్నాయి. దీనివిలువ రూ.2 లక్షలు ఉంటుందని, ఇతర నష్టం ఏమి జరగలేదని పశు వైద్యాధికారి రెడ్డి రమేష్ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

ప్రజాశక్తి- సాలూరు

రాజస్థాన్ నుంచి పట్టణంలోని బంధువుల ఇంటికి వచ్చిన యువకుడు బంజారా మహావీర్ (17) బుధవారం ఫ్యాన్ కి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు టౌన్ సిఐ అప్పలనాయుడు చెప్పారు. ఈనెల 17న మహావీర్ కంటి సమస్యని చూపించుకోవడానికి వైద్యుని సంప్రదించాడు. కంటిని పరీక్షించిన వైద్యుడు ఆపరేషన్ చేయాలని చెప్పడంతో ఆయన మనస్థాపానికి గురయ్యాడు .బుధవారం ఆపరేషన్ చేయించుకోవాల్సిన మహావీర్ భయపడి ఇంట్లో ఉరివేసుకున్నాడని, కేసు నమోదు చేసినట్లు సిఐ అప్పలనాయుడు తెలిపారు.

బాధ్యతగా పనిచేయాలి

ప్రజాశక్తి-సీతంపేట

మాట్లాడుతున్న ఎపిఒ చినబాబు

ఆశ్రమ పాఠశాలల వసతిగృహాల్లో నాలుగో తరగతి సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని ఐటిడిఎ ఎపిఒ జి.చిన్నబాబు సూచించారు. బుధవారం ఐటిడిఎలో నాలుగో తరగతి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచే వచ్చే ప్రయోజనాల గురించి వివరించారు. అనంతరం డిక్లరేషన్ తీసుకున్నారు. విధులు విధిగా నిర్వహించాలన్నారు. సమావేశంలో డిడి అన్నదొర, పార్వతీపురం, సీతంపేట సూపరింటెండెంట్లు దేశ్, అప్పారావు, మెళియాపుట్టి ఎటిడబ్ల్యుఒ సూర్యనారాయణ, ఎఎంఒ కోటిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

టిడిపిది వెన్నుపోటు పాలన

ప్రజాశక్తి-సాలూరు

గడిచిన ఏడాది కాలంలో టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి వెన్నుపోటు పాలన చేస్తోందని వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి దండి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కల్లేపల్లి త్రినాథ్ నాయుడు, మండల అధ్యక్షులు సువ్వాడ భరత్ శ్రీనివాసరావు విమర్శించారు. బుధవారం మాజీ డిప్యూటీ సిఎం రాజన్నదొర క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల ముందు లేనిపోని ఆశలు కల్పించి, ఆచరణ సాధ్యం కాని హామీ లిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మొండిచేయి చూపించడం సిఎం చంద్రబాబు నాయుడుకు వెన్నతో పెట్టిన విద్యని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా వైసిపి ప్రచురించిన జగన్ అంటే నమ్మకం, చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

కొండచిలువ కలకలం

ప్రజాశక్తి-పార్వతీపురం రూరల్

మండలంలోని చినబొండపల్లి గ్రామంలో బుధవారం ఉదయం 12 అడుగుల పొడవైన కొండచిలువ కలకలం సృష్టించింది. సమీప పొలాల నుంచి ఎస్‌సి వీధిలోకి కొండచిలువ ప్రవేశించింది. చిన్న జంతువును ఏదో తినడం వల్ల కదలడానికి ఇబ్బంది పడుతున్న దీనిని చూసి, గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు. కొందరు యువకులు దానిపై దాడి చేయబోగా, రైతులు వారించి పొలాల్లోకి తిరిగి పంపించేశారు.

CHANGE OF NAME

I, Undersigned TINGA RAJU (old name) S/o Bodayya, resident of Sc street, liviri village, Bhamini mandalam, parvatipuram manyam district, Andrapradesh, PIN:532456 changing my name from TINGA RAJU (old name) to **TINGA CHINNA RAJU** (New name in my adhaar card) Shall hence forth I am being called as to **TINGA CHINNA RAJU** (New name), S/o Bodayya for all purpose